క్లుప్తంగా

తిల్లపూడిలో ఫ్యామిలీ ఫిజీషియన్

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తోన్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్య సౌజన్య కోరారు. పాలకొల్లు మండలం తిల్లపూడిలో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు, అధిక రక్తపోటు, మధుమేహం, కంటిచూపు, రక్తహీనత, గర్భస్థ నిర్ధారణ పరీక్షలు, మూత్ర పరీక్షలు, మలేరియా, డెంగీ, అయోడిన్ శాతం తెలిపే పరీక్ష, కాలేయ పరీక్ష, క్షయ, ఎయిడ్స్, కామెర్లు, చెవి, ముక్కు, గొంతు తదితర అనారోగ్య సమస్యలున్న రోగులను పరీక్షించి మందులు అందజేశారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఆరోగ్య విస్తరణాధికారి కె.ప్రభాకరరావు, ఎంఎల్‌హెచ్‌పీ సీహెచ్ శైలజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: వర్తక గుమస్తాల సంక్షేమంతో పాటు సంఘ అభివృద్ధికి ఐకమత్యంతో మెలగాలని పట్టణ వర్తక గుమస్తాల సంఘ గౌరవ సలహాదారులు కొల్లి నరసింహమూర్తి తెలిపారు. ఆదివారం రాత్రి స్థానిక త్యాగరాజ భవనంలో వర్తక గుమస్తాల సంఘ ఆధ్వర్యంలో 73వ త్యాగరాజ నారాయణదాసవారల ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి త్యాగరాజ, అన్నమయ్య సంకీర్తనలు, దశిక సూర్యకుమారిచే గాత్ర కచేరి చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొమ్మన సత్యనారాయణ, సెక్రటరీ సుంకర మోహనరావు, ట్రెజరర్ కొలుకూరి గణపతి సత్యప్రసాద్, కాశీనాథబోట్ల జ్యోతి, దశిక సూర్యకుమారి, నందుల రాజ్యలక్ష్మి, బొరుసు పెద్దిరాజు, ఎస్ ఫణికుమార్, కడలి పెద్దిరాజు, పప్పుల వెంకట కేశవరావు, మండా లక్ష్మణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లాభసాటిగా వ్యవసాయం


వల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ లావణ్య

పెనుగొండ: రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతుకు అండగా నిలవడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. సోమవారం వల్లూరు వ్యవసాయ సహకార పరపతి సంఘ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారుల వద్ద మోసపోకుండా గిట్టుబాటు ధర పొందేలా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నారిన వీర వెంకట సత్యనారాయణ, సంఘ డైరక్టర్లు గంగోలు శ్రీనివాసరావు, పెచ్చెట్టి సత్యనారాయణ, సంఘ కార్యదర్శి యేడిద వెంకట కృష్ణారావు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూడలేకే విమర్శలు


మాట్లాడుతున్న ఘంటా ప్రసాదరావు

పెదపాడు: జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని వారు నోరు అదుపులో ఉంచుకుంటే మంచిదని నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల టీడీపీకి చెంది ఓ వ్యక్తి ఇంజినీరింగ్ చదివే విద్యార్థినిపై అఘాయిత్యం చేసి ఆమెపై నూనెను పోసిన విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకే చింతమనేని ప్రభాకర్ ఆరోగ్యశాఖమంత్రిపై ఆవాకులు చెవాకులు పెలుతున్నారని మండిపడ్డారు. మహిళలంటే చిన్నచూపు ఉండబట్టే మంత్రిని కించపర్చే విధంగా అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నాడని దయ్యబట్టారు. చింతమనేనికి బుద్ధి మందగించడంతోనే బీసీ మహిళలపై స్త్రీలపై గౌరవం లేకుండా, సభ్య సమాజం తల దించుకునేలా ఉన్న ఆయన తీరును తప్పుపట్టారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. తక్షణమే మంత్రి విడుదల రజనికి బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ,, ఎంపీపీ బత్తుల రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

వీరవాసరం: ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు కోరారు. ఎస్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా సోమవారం వీరవాసరంలోని పంట కాలువల్లో పూడిక తొలగింపు పనులను ప్రారంభించారు. సర్పంచ్ చికిలే మంగతాయారు మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


కలెక్టర్ నుంచి జిల్లా స్థాయి అవార్డు అందుకుంటున్న ఓడూరు సర్పంచ్ రవికుమార్


సోషల్ సెక్యూర్డ్ పంచాయతీగా అవార్డు అందుకొంటున్న సర్పంచ్ చంటి, కార్యదర్శులు


పెనుమంట్రలో మండలస్థాయి అవార్డులు అందుకున్న గ్రామ సర్పంచ్‌లు


అప్పన్నచెరువు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం

పంచాయతీలు దేశానికి పట్టుగొమ్మలు

- ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు
- ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

నరసాపురం రూరల్: పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఉద్ఘాటించారన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాదరాజు మాట్లాడుతూ గ్రామ పరిపాలన సక్రమంగా ఉన్నప్పుడే వ్యవస్థ అంతా సక్రమంగా నడుస్తుందన్నారు. 2010 ఏప్రిల్ 24 నుంచి దేశంలో జాతీయ పంచాయ తీ దినోత్సవాన్ని రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్టమైందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు గ్రామ స్వరాజ్యం నెలకొల్పేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థ సమర్థవంతగా కృషి చేయాలని కోరారు. మహాత్ముడు చెప్పిన విధంగా గ్రామాల అభివృద్ధి చెందుతున్నట్టు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానికులు పాల్గొనేలా, గ్రామీణ ప్రజల దైనందిన అవసరాలను సరైన పద్ధతిలో తీర్చడానికి, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేయడమే జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని వివరించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ముఖ్య ఉద్దేశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు సూచించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో ప్రతిభ కనబర్చిన సర్పంచ్‌లకు అవార్డులను ప్రసాదరాజు చేతులమీదుగా అందించారు. కొప్పర్రు గ్రామం జిల్లా స్థాయితోపాటు మరో ఎనిమిది విభాగాల్లో ఉత్తమ ప్రతిభకనబర్చడంతో సర్పంచ్ నల్లి వరలక్ష్మిజేమ్సును, వివిధ పంచాయతీల్లో ప్రతిభ కనబర్చిన బెల్లపు రోజారమణి, దొండపాటి వెంకటేశ్వరరావు, పులపర్తి భ్రమరాంబాదేవి, పోతురాజు వరలక్ష్మి, గొట్టుముక్కల సుజాత తదితర సర్పంచ్‌లను ప్రసాదరాజు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మైలాబత్తుల సోనీ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, దొంగ మురళీకృష్ణ, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరులో..


ఉత్తమ పంచాయతీల సర్పంచ్‌లను సన్మానించిన ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు

నరసాపురం మండలంలోని ఉడె గ్రామ పంచాయతీలు వివిధ అంశాల్లో ఉత్తమంగా ఎంపికయ్యాయి. మోగల్తూరు, మోడి, ముత్యాలపల్లి, రామన్నపాలెం, కాళీపట్నంతూర్పు కొత్తూట, శేరాపాలెం గ్రామాల సర్పంచ్‌లకు సోమవారం మండల పరిషత్ కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కటికల సూర్యారావు, ఎంపీడీఓ ఆర్సీ ఆనందకుమార్, ఈవోపీఆర్డీ నవీన్ కిరణ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

ఏడు పంచాయతీలకు అవార్డుల పంట

పెనుమంట్ర: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుమంట్ర మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో 26 ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచ్‌లు సోమవారం అవార్డులు అందుకున్నారు. తొమ్మిది విభాగాలకు చెందిన ఈ అవార్డుల్లో నెలమూరు గ్రామానికి రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో నాలుగు, మండల స్థాయిలో 3 అవార్డులు లభించాయి. వీటిని సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయారు అందుకున్నారు. జిల్లాస్థాయిలో మల్లిపూడి గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఓడూరు, నత్తా రామేశ్వరం గ్రామాల సర్పంచ్‌లు బొర్రా రవికుమార్, వెలగల ధర్మారెడ్డి, మండల స్థాయిలో పెనుమంట్ర, జుత్తిగ, మాముడూరు గ్రామసర్పంచ్‌లు తాడిపర్తి ప్రియాంక, తమనంపూడి వీర్రెడ్డి, గూడూరి దేవేంద్రుడు అవార్డులను అందుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కాకర్ల రాజేశ్వరరావు, మామడిశెట్టి ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, ఈది అనిత, మాంద్రు శాంతకుమారి, పెనుగొండ లక్ష్మి, పలివెల ఆశాలత, ఎంపీడీఓ వి.పూర్ణబాబ్జి, ఈవోఆర్డీ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీగా సిద్ధాంతం

పెనుగొండ: పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో సోషల్ సెక్యూర్డ్ పంచాయతీ విభాగంలో ఉత్తమ పంచాయతీగా అవార్డును అందుకొన్నట్టు సర్పంచ్ చింతపల్లి గనిరాజు (చంటి) తెలిపారు. సోమవారం అవార్డును భీమవరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి చేతుల మీదుగా కార్యదర్శి ఎస్‌వీవీ నర్సింహమూర్తితో కలిసి అందుకొన్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా సంర్పచ్ చంటి, కార్యదర్శి నర్సింహమూర్తిని పలువురు అభినందించారు.


రాష్ట్ర స్థాయి అవార్డు అందుకుంటున్న నెలమూరు సర్పంచ్ మంగతాయారు

సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటరీ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం కల సాకారమైందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు అన్నారు. అప్పన్నచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ బీరా కుమారి అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు పెద్దిరాజు, సర్పంచ్ కుమారి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దిరాజు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక అన్ని వ్యవస్థలతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను ఎంతో బలోపేతం చేశారని వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న పరిపాలన విధానాన్ని దేశంలో ఇతర రాష్ట్రాలన్నీ ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.నరేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం


శిరగాలపల్లిలో కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ సుబ్బారావు చౌదరి


కొడమంచిలిలో పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న చాంబర్ అధ్యక్షుడు సీతారామ్

యలమంచిలి: పంచాయతీ విధులు అమలులో కాంట్రాక్ట్ సిబ్బంది సహకారం ఎనలేనిదని శిరగాలపల్లి సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు చౌదరి అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం శిరగాలపల్లి పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్ట్ సిబ్బందిని సన్మానించారు. కాంట్రాక్ట్ కార్మికులు తక్కువ జీతాలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నారని సర్పంచ్ కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీరవల్లి నరసింహమూర్తి, సజ్జా శ్రీనివాస్, దొంగ నాగలక్ష్మి, చిలుకూరి మురళీకృష్ణ, పైడి వెంకటేశ్వరరావు, దేవళ్ల సుబ్బారావు, వల్లూరుపల్లి బలరామమూర్తి, చిలుకూరి వెంకట నారాయణ, గొడవర్తి సత్యనారాయణ గ్రామ కార్యదర్శి పీతల రాజశేకర్, వీఆర్వో జద్దు వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడమంచిలిలో

పెనుగొండ: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కొడమంచిలి పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు సోమవారం ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ ఘన సత్కారం చేశారు. గ్రామంలో ఆరోగ్యాన్ని పెంపొందింపజేయడానికి కార్మికులు చేస్తున్న కృషిని కొనియాడారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యలమంచిలి ప్రజల రుణం తీర్చుకోలేనిది

యలమంచిలి: వీరవాసరం మండలం తనకు రాజకీయంగా జన్మనిస్తే యలమంచిలి మండలం ఉన్నతిస్థితిని కలిగించిందని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. శ్రీనివాస్ ఎమ్మెల్సీగా ఎన్నికయిన సందర్భంగా యలమంచిలి మండల నాయకులు సోమవారం స్థానిక తాళ్లూరి నారాయణస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జెడ్పీ చైర్మన్ అయ్యానంటే ఈ మండల ప్రజలే కారణమన్నారు. ప్రతి గ్రామానికి పెద్ద ఎత్తున జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయడం ద్వారా ప్రజల రుణం కొంతమేర తీరిందని చెప్పారు. 2024లో పాలకొల్లు నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మరోమారు తనకు విజయాన్ని చేకూరిస్తే మరింత అభివృద్ధి చేసి పూర్తి రుణం తీర్చుకుంటానని తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మన పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల జగనన్నకు ఎంత ప్రేమాభిమానమో, నియోజకవర్గ ప్రజల పట్ల శ్రీనన్నకు అంతే ప్రేమ ఉందని చెప్పారు. ఇటువంటి నాయకుడిని నెగ్గించుకోవడం ద్వారా జగనన్నకు బాసటగా నిలుద్దామని తాతాజీ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు సర్పంచ్‌లు, నాయకులు చిలుకూరి సుబ్బారావు చౌదరి, వినుకొండ రవి, మేళం రామాంజనేయులు, ఇలపకుర్తి నరసింహారావు, తోట రామకృష్ణ, నిమ్మకాయల హిమబిందు, గుర్రాల వెంకట్రావు, ఆకుల సూరిబాబు, చిట్టూరి ఏడుకొండలు, మైలాబత్తుల మైఖేల్ రాజు, మంద హరికుమార్, బోనం బులివెంకన్న, మేడిది విజయ జ్ఞానమణి, డేగల సూర్యప్రభ ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, తహసీల్దార్ లక్కు నరసింహారావు, ఏపీఎం మళ్ల సోని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు వర్ధనపు శ్యాంబాబు, మత్రిపూడి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


యలమంచిలిలో జెడ్పీ చైర్మన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే నిమ్మల మాటలు హాస్యాస్పదం

పాలకొల్లు సెంట్రల్: అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అభివృద్ధి జరిగిన ప్రతిచోటా తానే చేశానని గొప్పలు చెప్పుకోవడం అవివేకమవుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ విమర్శించారు. సోమవారం తన కార్యాలయంలో తాతాజీ విలేకర్లతో మాట్లాడారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేయగా, అందులో కొంతవరకు ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వంలో జరిగిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మిగిలిన పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేశామన్నారు. తానే ఇళ్లు కట్టించానని చెప్పే ముందు స్థలం ఎవరు కొన్నారో, దాని గురించి తెలుసుకోవాలని ఎమ్మెల్యేకు సూచించారు. దిగమర్రు వంతెన 2017లో శంకుస్థాపన చేయగా, రెండేళ్లలో పనులు ఎందుకు పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక నిడ్ ద్వారా నిధులు తీసుకొచ్చి పనులు పూర్తిచేశారన్నారు. తానే రూ.10 కోట్ల నిధులు తెచ్చానని రామానాయుడు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జీఓ కూడా రాకుండా ప్రభుత్వాసుపత్రిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.12 కోట్లు నిధులు వచ్చినట్టు శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారని తెలిపారు. నిధులు ఎందుకు తీసుకురాలేకపోయారో, పనులు ఎందుకు ప్రారంభించలేకపోయారని ఎమ్మెల్యే నిమ్మలను ప్రశ్నించారు. పెండింగ్ పనులపై స్పందించడానికి ధైర్యం సరిపోవడం లేదా అని ఎమ్మెల్యే నిమ్మల తీరును దుయ్యబట్టారు. గతంలో మునిసిపల్ పరిధిలో ఏ ప్రారంభోత్సవం చేసినా ప్రతిపక్ష కౌన్సిలర్లకు సమాచారం ఇచ్చారో లేదో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జోగి వెంకటేశ్వరరావు, కొర్రగింజల శ్రీను, పెచ్చెట్టి కృష్ణాజీ, చెన్ను విజయ్, పాలపర్తి కృపానాథ్, రేలంగి శ్రీను, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ తదితరులు

రామలింగేశ్వరునికి వైశాఖ మాస పూజలు

పెనుమంట్ర: వైశాఖ మాసం సోమవారం పర్వదినం సందర్భంగా నత్తారామేశ్వరం గ్రామంలో గోస్తనీనది గర్భంలో ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రామేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి, లక్ష్మణస్వామి, పార్వతి అమ్మవార్లను దర్శించుకున్నారు. దాతల సహకారంతో మజ్జిగ చలివేంద్రం, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ డైరెక్టర్ కర్రి రామారెడ్డి, మాజీ సర్పంచ్ చవ్వాకుల లక్ష్మి, కర్రి ప్రభాకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, వీరవల్లి ఆదిశేషు, సుందరకాంతం, ఆలయ ఈఓ వై శ్రీధర్, అర్చకులు ఆర్ రామలింగేశ్వరరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.


నత్తారామేశ్వరం రామలింగేశ్వరస్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు


రామలింగేశ్వరుని దర్శనానికి బారులు తీరిన భక్తులు


ప్రసాద వితరణ చేస్తున్న ఏఎంసీ డైరెక్టర్ శ్రీరామారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి

మేడేను విజయవంతం చేయాలి

పెనుగొండ: మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్ పిలుపు నిచ్చారు. సోమవారం ఆచంట భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశంలో నిర్వహించారు. మండల అధ్యక్షురాలు వైట్ల ఉషారాణి, మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, భవన నిర్మాణ కార్మక సంఘ జిల్లా అధ్యక్షుడు దాసిరెడ్డి కోటేశ్వరరావు, కార్యదర్శి కేతా నాగాంజనేయులు, చేతివృత్తుదారుల నాయకులు తోటపల్లి సత్యనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీఎస్ శర్మ, నిమ్మన వెంకట తాయారు పాల్గొన్నారు.

ఆకట్టుకొన్న 'సంఘం శరణం గచ్ఛామి'

పెనుగొండ: కులం కట్టుబాట్లు తెంచి, రాజ్యాంగాన్ని ప్రసాదించి అణగారిన వర్గాలకు అండగా నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన ఆకట్టుకొంది. సోమవారం ఇలపర్రు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విజయ యువజన సంఘం అభ్యదయ ఆర్ట్స్ ఆకాడమీ హైదరాబాద్ వారు ప్రదర్శించిన నాటక ప్రదర్శన వీక్షకులను కట్టిపడేసింది. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఇలర్రు విజయ యువజన సంఘ సభ్యులు, బీసీ, ఓసీ, మైనార్టీస్ సంఘ పెద్దలు, అంబేద్కర్ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


ఇలపర్రులో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

మహిళా సమ్మాన్ సర్టిఫికెట్ల పంపిణీ

భీమవరం (ప్రకాశం చౌక్): కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీమవరం శాఖ సీనియర్ సూపరింటెండెంట్ పి.బాలసుబ్రహ్మణ్యం కోరారు. పథకంలో చేరిన మహిళలకు సర్టిఫికెట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమ్మాన్ సేవింగ్ ఖాతాల ద్వారా డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తారన్నారు. బాలికలు సైతం ఈ పథకంలో చేర్పవచ్చన్నారు. ఈ ఖాతాను కనిష్టంగా రూ.1000తో ప్రారంభించి గరిష్టంగా రూ.2 లక్షల వరకు జమ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో 7.51 శాతం చొప్పున వడ్డీని ప్రతి మూడు నెలలకు లెక్కించడం ద్వారా 9.1 శాతం వడ్డీ వరకు పొందవచ్చన్నారు. జమ చేసిన మొత్తంలో ఒక ఏడాది తర్వాత అవసరమైతే 40.1 శాతం వరకు పాక్షికంగా ఉపసంహరించుకోవచ్చన్నారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా 6 నెలల తర్వాత అవసరం అయితే 5.51 శాతం వడ్డీతో ఖాతాను రద్దు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని పోస్టు ఆఫీసులో సంప్రదించాలని ఆయన కోరారు.

లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం కావాలి

సాక్షి, భీమవరం: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు సహకరించాలని భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీసత్యాదేవి కోరారు. మే 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సోమవారం న్యాయవాదులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన క్రిమినల్, చెక్ బౌన్స్, మనోవర్తి, కుటుంబ తగాదాల వంటి కేసుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉభయ పక్షాల కక్షిదారులను సమన్వయపర్చి తక్కువ సమయంలో సమన్యాయం అందించేలా ముందస్తు లోక్ అదాలత్‌లను ఉపయోగించుకునే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్‌కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ రమణారావు, పి.రమేశ్‌బాబు, సీనియర్ న్యాయవాదులు ఎ.వెంకటేశ్వరరాజు, కేవీ రమేష్, విజయ్ కుమార్, ఉమా రాణి పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు

భీమవరం అర్బన్: మండలంలోని గొల్లవానితిప్పలో కొప్పర్తి వీరాస్వామి పీహెచ్‌సీలో వైద్యాధికారి పి.సత్యనారాయణరాజు, కాళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి రమా మహేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం 9 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేశారు. సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఏప్రిల్‌లో 24 మహిళలు, ఒక పురుషునికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశామన్నారు.